# Second India-New Zealand Bilateral Cyber Dialogue

November 17, 2021

## భారత్-న్యూజిలాండ్ రెండో ద్వైపాక్షిక సైబర్ చర్చలు

నవంబర్ 17, 2021

1. భారత్-న్యూజిలాండ్ మధ్య రెండో విడత ద్వైపాక్షిక సైబర్ చర్చలు 2021 నవంబర్ 16-17 తేదీల్లో వర్చువల్ పద్ధతిలో జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)కు చెందిన జాయింట్ సెక్రటరీ (సైబర్ దౌత్యం) శ్రీ అతుల్ మల్హారి గోత్సుర్వే నేతృత్వం వహించారు. న్యూజిలాండ్ ప్రతినిధి బృందానికి జాతీయ భద్రతా పాలసీ, ప్రధాన మంత్రి మరియు కేబినెట్ విభాగం డైరెక్టర్ శ్రీ డాన్ ఈటన్ అలాగే విదేశీ వ్యవహారాలు మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ (ఎంఎఫ్ఏటీ)కు చెందిన వర్ధమాన భద్రతా సమస్యలు, అంతర్జాతీయ భద్రత మరియు నిరాయుధీకరణ విభాగం తాత్కాలిక యూనిట్ మేనేజర్ Ms. జార్జినా సార్జిసన్ సారథ్యం వహించారు. ఇరు దేశాల నుంచి వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు ఈ సైబర్ చర్చల్లో పాల్గొన్నారు.

2. ఈ సైబర్ చర్చల్లో సైబర్ రంగంలో ప్రస్తుత ద్వైపాక్షిక సహకారానికి సంబంధించి వివిధ అంశాలను చర్చించారు అలాగే ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు బహుళపక్ష వేదికల్లో సైబర్ సమస్యల విషయంలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. సైబర్ సహకారాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను కూడా ఇరు పక్షాలు అన్వేషించాయి.

3. పరస్పర ప్రయోజనం కలిగిన అనేక అంశాలపై ప్రతినిధి బృందాలు చర్చలు జరిపారు అలాగే సైబర్ భద్రత, సైబర్ నేరాలు ఇంకా సామర్థ్య నిర్మాణ రంగాల్లో ఒకరికొకరు సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 17, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.